శుక్రవారం 11 ఏప్రిల్ 2025

తెలంగాణ గీతం
తెలుగు దినపత్రిక

సంపుటి : 01 • సంచిక : 71 • పేజీలు : 4 • వెల రూ. 4/-

రంగారెడ్డి, నల్గొండ,ఖమ్మం, మెదక్, యాదాద్రిభువనగిరి,సూర్యాపేట,వరంగల్, నాగర్ కర్నూల్, హైదరాబాద్,వికారాబాద్, మహబూబ్నగర్, జనగాం, ములుగు,

విలేకరులు కావలెను

రిపోర్టర్లు కావలెను తెలంగాణలో తెలంగాణ గీతం తెలుగు దినపత్రిక కోసం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ మరియు మండలాల వారీగా రిపోర్టర్స్ కావలెను సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8985188834

యంగ్ ఇండియా స్కూల్ నా బ్రాండ్

దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉంది..

దేశంలో ఉన్న గొప్ప వర్సిటీలు నెహ్రూ స్థాపించినవే

పోలీసు శాఖపై తనకు స్పష్టమైన ఆలోచన ఉంది

“16 నెలలైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని నన్ను కొందరు అడుగుతున్నారు

యంగ్ ఇండియాలో చదువు, ఉపాధే నా బ్రాండ్

కొందరు ఉద్యమ నేతలం, తెలంగాణ ప్రదాతలమని అనుకుంటున్నారు

యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని స్థాపించాం

హైదరాబాద్

తెలంగాణలో పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ అత్యంత ముఖ్యమైందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని తెలిపారు. ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది తమ బ్రాండ్ అని అన్నారు. సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చి దిద్దాలని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో ఆయన యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌ను సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. పోలీసు శాఖపై మాకు స్పష్టమైన ఆలోచన ఉంది. దేశంలో ఉన్న గొప్ప వర్సిటీలు నెహ్రూ స్థాపించినవే. 16 నెలలైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని నన్ను కొందరు అడుగుతున్నారు. యంగ్ ఇండియాలో చదువు, ఉపాధే నా బ్రాండ్. దేశానికే దార్శనికుడు పీవీ నరసింహారావు. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని స్థాపించాం. - మిగతా3లో

మరో కొత్త పథకం.. రైతులకు సర్కార్ గుడ్ న్యూస్

- రైతులందరికి నాణ్యమైన విత్తనాలను అందించడమే లక్ష్యం
- సుమారు 40, 000 మంది రైతులకు, 2500 నుంచి 3000 క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలు పంపిణీ
- గత నెలలో కురిసిన వడగళ్ల వానకు నష్టపోయిన రైతులకు పంట నష్టం

ఉపప్రధానిగా నితీశ్ కుమార్

- ఎన్డీయేకు నితీశ్ చేసిన సేవలు వెలకట్టలేనివన్న అశ్విని కుమార్ చౌబే
- సంకీర్ణ ప్రభుత్వంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని వ్యాఖ్య
- ఆయన సేవలను గుర్తించి పదవి ఇవ్వాలని వ్యాఖ్య

కంచ గచ్చిబౌలి భూములపై కేంద్ర కమిటీకి ప్రభుత్వం నివేదిక

- దాదాపు 3 గంటలపాటు ప్రభుత్వ అధికారులతో కమిటీ భేటీ
- సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.
- కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలన

హైదరాబాద్

నగరంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీతో తెలంగాణ ప్రభుత్వ అధికారుల భేటీ ముగిసింది. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పరిశీలించేందుకు కేంద్ర సాధికారిక కమిటీ హైదరాబాద్‌కు వచ్చింది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. అనంతరం అధికారులతో భేటీ అయింది. దాదాపు 3 గంటలపాటు ప్రభుత్వ అధికారులతో కమిటీ భేటీ అయింది. సీఎస్ శాంతికుమారి, పరిశ్రమల శాఖ కార్యదర్శి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, డీజీపీ జితేందర్, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రెవెన్యూ, అటవీ శాఖల - మిగతా3లో

11న వారణాసికి ప్రధాని మోదీ

- రూ. 3.880 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన
- వారణాసి డివిజనల్ కమిషనర్ కౌశల్ రాజ్ శర్మ తెలిపిన వివరాల ప్రకారం ఈ ప్రాజెక్టులలో గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు పథకాలు ఉన్నాయి
- శాస్త్రి ఘాట్, సమ్నే ఘాట్‌లను కూడా ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు.

ఏఐ రాకతో సాంకేతిక యుద్ధం జరుగుతోంది



- తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం కూడా ఇందులో ఓ భాగం
- ప్రస్తుతం కొనసాగుతున్న సంఘర్షణలు, పరిస్థితులు సంప్రదాయ యుద్ధాలకు భిన్నంగా మారుతున్నాయి
- “నానాటికీ అభివృద్ధి చెందుతున్న సాంకేతికత మానవ ప్రమేయం లేని వ్యవస్థను సృష్టిస్తోంది.

పేద రైతులకు ఒక న్యాయం.. రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా?

- ఒక పేద రైతు తన పొలంలో ఉన్న చింత చెట్టునో, వేప చెట్టును నరికేస్తే ఎమ్మార్వో, ఎస్ఐ వచ్చి కేసులు పెడుతుంటారు.
- కంచ గచ్చిబౌలిలో వందలాది ఎకరాల్లో వేలాది చెట్లు నరుకుతుంటే రెవెన్యూ, ఫారెస్టు డిపార్ట్‌మెంట్ ఏం చేస్తుంది..?

హైదరాబాద్

చెట్ల నరికివేత విషయంలో పేద రైతుకు ఒక న్యాయం, రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా..? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. తాజ్‌కృష్ణ హోటల్‌లో సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి కంచ గచ్చిబౌలి భూములపై ఫిర్యాదును ఇచ్చిన అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కంచ గచ్చిబౌలిలో రాష్ట్ర ప్రభుత్వం నియమ నిబంధనలు ఉల్లంఘించి పండుగ రోజుల్లో, సెలవు దినాల్లో అడవుల విధ్వంసానికి వన్యప్రాణుల విధ్వంసానికి పాల్పడిన తీరును సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి వివరించాం. ఈ రాష్ట్రంలో అడవుల విధ్వంసం, వన్య ప్రాణుల పట్ల ఎంత దారుణంగా వ్యవహరిస్తుందో పూర్తిగా ఆధారాలతో సహా కమిటీకి అందజేశాం. కమిటీ కొన్ని ప్రశ్నలు వేస్తే వాటికి కూడా వివరంగా సమాధానం ఇచ్చామని హరీశ్‌రావు తెలిపారు. ఒక పేద రైతు తన పొలంలో ఉన్న చింత చెట్టునో, వేప చెట్టును నరికేస్తే ఎమ్మార్వో, ఎస్ఐ వచ్చి కేసులు పెడుతుంటారు. లక్షల రూపాయాల పెనాల్టీ - మిగతా3లో

బంగ్లాదేశ్‌కు భారత్ షాక్

న్యూఢిల్లీ : బంగ్లాదేశ్ లో కొత్త ప్రభుత్వం భారత వ్యతిరేక విధానాలు పాటిస్తోంది. దీంతో భారత ప్రభుత్వం బంగ్లాదేశ్ కు షాక్ ట్రీట్ మెంట్ ఇచ్చింది. ఇకపై భారత భూభాగం మీదుగా బంగ్లాదేశ్ ఇతర దేశాలకు చేసే ఎగుమతులకు అనుమతిని రద్దు చేసింది. ఒక దేశం పక్క దేశం భూభాగం మీదుగా ఇతర దేశాలకు ఎగుమతులు చేసే ప్రక్రియను ట్రాన్స్‌షి ప్‌మెంట్ అని అంటారు. భారత ప్రభుత్వం.. బంగ్లాదేశ్‌కు ఇస్తున్న ముఖ్యమైన ట్రాన్స్‌షిప్‌మెంట్ సదుపాయాన్ని రద్దు చేసినట్టు ప్రకటించింది. 2020లో బంగ్లాదేశ్‌కు ఈ సదుపాయాన్ని భారత ప్రభుత్వం అందించింది. దీని ద్వారా బంగ్లాదేశ్ తన ఎగుమతి సరుకులను భారతదేశంలోని భూభాగం మీదుగా ఉన్న ల్యాండ్ కస్టమ్స్ స్టేషన్లను ఉపయోగించి భారత ఓడరేవులు, విమానాశ్రయాలకు పంపించి, అక్కడి నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేసే అవకాశం ఉండేది. కానీ ఇప్పుడు అలా కుదరదని ఇండియా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది. భారత్ తీసుకున్న ఈ నిర్ణయం తక్షణమే అమలులోకి వచ్చింది. ఈ ట్రాన్స్‌షిప్‌మెంట్ సదుపాయం ద్వారా బంగ్లాదేశ్ తన సరుకులను నేపాల్, భూటాన్ వంటి దేశాలకు వేగంగా, తక్కువ ఖర్చుతో రవాణా చేయగలిగేది. అయితే భారత ప్రభుత్వం ఈ సదుపాయాన్ని నిలిపివేయడానికి అనేక కారణాలను పేర్కొంది. భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ చెప్పిన ప్రకారం.. బంగ్లాదేశ్ కు ఈ సదుపాయం ఉండడంతో ఆ దేశం ఎగుమతుల కారణంగా భారత దేశంలోని విమానాశ్రయాలు, ఓడరేవులు అధిక రద్దీ సమస్య ఎదురవుతోంది. దీని వల్ల సరుకు రవాణాలో ఆలస్యం ఏర్పడుతున్నది. దీంతో పాటు భారత ఎగుమతుల వ్యయం కూడా పెరుగుతోంది. ఈ రద్దీ భారత ఎగుమతులకు ఆటంకంగా మారడంతో ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది. అయితే ఈ నిర్ణయం వెనుక రాజకీయ పూర్వాపరాలు కూడా ఉన్నాయని కొంతమంది విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్ ఇటీవల చైనాలో

పర్యటించారు. ఆ సందర్భంగా భారత ఈశాన్య ప్రాంతాన్ని ల్యాండ్‌లాక్డ్ ప్రాంతంగా వ్యాఖ్యానిస్తూ, ఆ ప్రాంతంలో చైనా ఆర్థిక ప్రభావాన్ని విస్తరించాలని సూచించారు. ఈ వ్యాఖ్యలు భారత ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయని, అందుకే ప్రతిస్పందనగా భారత ప్రభుత్వం ట్రాన్స్‌షిప్‌మెంట్ సదుపాయాన్ని రద్దు చేసిందని విశ్లేషకులు అంటున్నారు. భారతదేశం తీసుకున్న ఈ నిర్ణయం బంగ్లాదేశ్ ఎగుమతులపై తీవ్ర ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా అక్కడి రెడీమేడ్ గార్మెంట్ పరిశ్రమ దీనివల్ల గణనీయంగా నష్టపోవచ్చని అంచనా. ఈ సదుపాయం లేకపోవడం వల్ల బంగ్లాదేశ్ ఎగుమతిదారులు రవాణా ఆలస్యాలు, అధిక ఖర్చులు, వ్యాపారంలో అనిశ్చితి వంటి సమస్యలు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా నేపాల్, భూటాన్, మయన్మార్ వంటి దేశాలతో బంగ్లాదేశ్ చేస్తున్న వ్యాపారం కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇప్పటికే అమెరికా విధించిన అధిక సుంకాల వల్ల ఇబ్బందుల్లో ఉన్న బంగ్లాదేశ్‌కు ఇది మరో పెద్ద ఆర్థిక సమస్యగా మారింది. ఈ సందర్భంగా అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ, ఈ నిర్ణయం ఈశాన్య భారత భద్రతను పరిరక్షించాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిబద్ధతను చాటుతుందని అన్నారు. బంగ్లాదేశ్ ట్రాన్స్‌షిప్‌మెంట్ రద్దు నిర్ణయాన్ని భారత దుస్తుల పరిశ్రమ కూడా స్వాగతించింది. అయితే ట్రాన్స్‌షిప్‌మెంట్ సదుపాయం రద్దు కావడం వల్ల భారత్ ? బంగ్లాదేశ్ వాణిజ్య సంబంధాలపై గణనీయమైన ప్రభావం పడే అవకాశముంది. ఇది రెండు దేశాల మధ్య ఉనికిలో ఉన్న దౌత్య సంబంధాలలో ఉద్రిక్తతలను ప్రతిబింబిస్తుంది. ఇకపై బంగ్లాదేశ్ తమ ఎగుమతుల కోసం కొత్త మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఏర్పడినంది.

ఏఐ రాకతో సాంకేతిక యుద్ధం జరుగుతోంది

చెన్నై: రాజకీయ, సైనిక లక్ష్యాలను సాధించుకునేందుకు కొందరు సైబర్ దాడులను సాధనాలుగా వినియోగిస్తున్నారని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం కూడా ఇందులో ఓ భాగమని వ్యాఖ్యానించారు. తమిళనాడులోని డిఫెన్స్ సర్వీస్ స్టాఫ్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న సంఘర్షణలు, పరిస్థితులు సంప్రదాయ యుద్ధాలకు భిన్నంగా మారుతున్నాయని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. “నానాటికీ అభివృద్ధి చెందుతున్న సాంకేతికత మానవ ప్రమేయం లేని వ్యవస్థను సృష్టిస్తోంది. చాలా విషయాలను ఏఐ అంచనా వేయడం చూస్తున్నాం. ఇప్పుడు సంప్రదాయ యుద్ధాలు (భూమి, జల, వాయు మార్గాల్లో చేసే యుద్ధం) చేసుకునే కాలం పోయింది. ఏఐ రాకతో సాంకేతిక యుద్ధం జరుగుతోంది” అని ప్రసంగించారు.

భారత్‌కు తహవ్వుర్ రాణా.. సిద్ధంగా బుల్లెట్‌ప్రూఫ్ వాహనం, కమాండోలు

“ప్రస్తుతం మనమంతా ‘గ్రే జోన్’, హైబ్రిడ్ యుద్ధ శకంలో ఉన్నాము. రాజకీయ, సైనిక లక్ష్యాలను సాధించుకోవడానికి కొందరు సైబర్ దాడులను వినియోగిస్తున్నారు. ఆర్థిక యుద్ధం అనేది ఒక్క తూటా కూడా పేల్చకుండా రాజకీయ, సైనిక లక్ష్యాలను అమలుచేయగలవు. అందుకే వీటిని సాధనాలుగా మలుచుకుంటున్నారు. సైబర్, అంతరిక్షం, సమాచార

యుద్ధాలు కూడా సంప్రదాయ యుద్ధంలా ఎంతో శక్తిమంతమైనవి. వీటితో పోరాడేందుకు బహుళ- డొమైన్ వాతావరణంలో సాయుధ దళాలు కలసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉంది” అని నొక్కి చెప్పారు. “మన పొరుగునున్న ప్రాంతాల నుంచి మనపై పరోక్ష యుద్ధం జరుగుతోంది. అక్కడినుంచి ఉగ్రవాద ముప్పుతో ఇది మరింత తీవ్రమవుతోంది. సైబర్ దాడులకు బలికాకుండా ఉండాలంటే మనమంతా కలిసి పోరాడాలి” అని అన్నారు.

అక్రమ వలసదారుల ఆస్తులు జప్తు

వాషంగ్టన్ : గ్రేట్ అమెరికా మేక్ ఎగైన్ నినాదంలో అగ్రరాజ్యం ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచారు డొనాల్డ్ ట్రంప్. ఆయన జనవరి 20, 2025న బాధ్యతలు చేపట్టారు. దూకుడైన పాలన, సంచలన నిర్ణయాలతో అటు అమెరికన్లను, ఇటు ప్రపంచ దేశాలను భయపెడుతున్నారు. ఇప్పటికే వలసవాదులపై కఠిన ఆంక్షలు విధిస్తున్నారు. అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. తాజాగా మరో నిర్ణయం తీసుకున్నారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసదారులపై కఠిన చర్యలకు ఉపక్రమించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో స్వీయ బహిష్కరణ (సెల్ఫ్ డిపోర్టేషన్) ద్వారా దేశం వీడాలని, లేకుంటే రోజుకు దాదాపు రూ. 86,000 జరిమానాతో పాటు ఆస్తుల జప్తు, జైలు శిక్ష వంటి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తోంది. ఈ కథనం ట్రంప్ యంత్రాంగం యొక్క కొత్త విధానాలు, జరిమానా విధానం, సామాజిక-ఆర్థిక పరిణామాలను వివరిస్తుంది. హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం అక్రమ వలసదారులను స్వీయ బహిష్కరణకు ప్రోత్సహించేందుకుహోమ్ యాప్‌ను ప్రవేశపెట్టింది. ఈ యాప్ ద్వారా నమోదు చేసుకొని దేశం వీడితే సురక్షితమని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని అధికార ప్రతినిధి ట్రిసియా మెక్‌లిన్ వెల్లడించారు. మార్చి 31న సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని స్పష్టం చేసిన , తనిఖీల్లో పట్టుబడితే సంపాదించిన ఆస్తులు కూడా కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈ విధానం అక్రమ వలసదారుల్లో భయం కలిగించి, వారిని స్వచ్ఛందంగా దేశం వీడేలా చేయడమే లక్ష్యంగా కనిపిస్తోంది. ట్రంప్ పరిపాలన అక్రమ వలసదారులపై రోజుకు 998 డాలర్ల (సుమారు రూ. 86 వేల) జరిమానా విధించే ఆదేశాలను జారీ చేసింది. సెల్ఫ్ డిపోర్టేషన్ యాప్‌లో నమోదు చేసుకొని దేశం వీడని వారిపై

1,000 నుంచి 5 వేల డాలర్ల వరకు జరిమానా విధించనున్నారు. ఈ జరిమానాలు చెల్లించకపోతే ఆస్తుల జప్తు, జైలు శిక్ష వంటి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాక, బహిష్కరణ ఆదేశాలను ఉల్లంఘించిన వారు భవిష్యత్తులో అమెరికాకు తిరిగి రావడానికి అవకాశం కోల్పోతారని స్పష్టం చేసింది. ఈ చర్యలు అక్రమ వలసలను నియంత్రించడంలో భాగమని ట్రంప్ యంత్రాంగం పేర్కొంటోంది. ఈ జరిమానా విధానం 1996లో తీసుకొచ్చిన ఇమిగ్రేషన్ చట్టంలో భాగం. ట్రంప్ తన మొదటి పరిపాలనలో (2017-2021) ఈ చట్టాన్ని అమలు చేసి, తొమ్మిది మంది అక్రమ వలసదారులపై జరిమానాలు విధించారు. అయితే, కొన్ని కేసుల్లో ఈ జరిమానాలు ఉపసంహరించబడ్డాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బైడెన్ పరిపాలన ఈ జరిమానా విధానాన్ని నిలిపివేసింది. ఇప్పుడు ట్రంప్ మళ్లీ ఈ చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నారు. ఇమిగ్రేషన్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ జరిమానాలు కోర్టులో సవాలు చేయడం సాధ్యమైనప్పటికీ, విజయం సాధించే అవకాశాలు తక్కువ. ఈ చర్యల ఉద్దేశం భయం కలిగించి వలసదారులను దేశం వీడేలా చేయడమేనని వారు అంచనా వేస్తున్నారు. ఈ కొత్త విధానాలు అమెరికాలోని అక్రమ వలసదారుల జీవనంపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. అమెరికాలో సుమారు 1.1 కోట్ల మంది అక్రమ వలసదారులు ఉన్నట్లు అంచనా. వీరిలో చాలా మంది స్థానిక ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారు, ముఖ్యంగా వ్యవసాయం, నిర్మాణం, సేవా రంగాల్లో. భారీ జరిమానాలు, బహిష్కరణ భయం వల్ల వీరు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉంది, దీనివల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థలపై కూడా ప్రతికూల ప్రభావం పడవచ్చు. అంతేకాక, ఈ చర్యలు మానవ హక్కులపై చర్చను రేకెత్తించాయి, వలసదారుల సమాజంలో భయాందోళనలను పెంచుతున్నాయి. ట్రంప్ యొక్క ఈ విధానాలు అంతర్జాతీయ సమాజంలోనూ చర్చనీయాంశంగా మారాయి. లాటిన్ అమెరికా, ఆసియా దేశాల నుంచి వచ్చిన వలసదారులు ఎక్కువగా ఉండటంతో, ఈ దేశాల ప్రభుత్వాలు తమ పౌరుల రక్షణ కోసం చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఉదాహరణకు, మెక్సికో వంటి దేశాలు బహిష్కరణకు గురైన వలసదారుల కోసం తాత్కాలిక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నాయి. భవిష్యత్తులో ఈ విధానాలు మరింత కఠినతరం కావచ్చని, దీనివల్ల అమెరికా-ఇతర దేశాల మధ్య దౌత్య సంబంధాలపై ప్రభావం పడవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ట్రంప్ యంత్రాంగం అక్రమ వలసలపై చూపిస్తున్న ఈ దూకుడు విధానం దేశ భద్రత, చట్టపాలనను కాపాడేందుకని అధికారులు పేర్కొంటున్నప్పటికీ, దీని వెనుక రాజకీయ, సామాజిక ఉద్దేశాలు ఉన్నాయని విమర్శకులు అంటున్నారు. భారీ జరిమానాలు, ఆస్తుల జప్తు వంటి చర్యలు వలసదారులను భయపెట్టి స్వచ్ఛంద బహిష్కరణకు ఒత్తిడి చేసే వ్యూహంగా కనిపిస్తున్నాయి. అయితే, ఈ విధానాలు దీర్ఘకాలంలో ఆర్థిక, మానవీయ సవాళ్లను తెచ్చిపెట్టవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అక్రమ వలసదారుల సమస్యను పరిష్కరించాలంటే కేవలం జరిమానాలు, బహిష్కరణల కంటే సమగ్రమైన, మానవీయ విధానం అవసరమని సమాజంలో ఒక వాదన బలంగా వినిపిస్తోంది.

సందీప్ 26/11 బాధితుడు కాదు.. కర్తవ్యాన్ని నెరవేర్చాడు’

ముంబై: మహానగరం ముంబైలో 2008 నవంబర్ 26 నుంచి 29 వరకు జరిగిన 26/11 ఉగ్రదాడుల్లో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడుల్లో లష్కర్-ఏ-తోయిబా ఉగ్రవాదులు తాజ్ మహల్ ప్యాలెస్ హెూటల్‌తోపాటు పలు ప్రదేశాలను లక్ష్యంగా చేసుకున్నారు. ఈ దాడుల్లో తహవ్వుర్ హుస్సేన్ రాణా కీలక పాత్ర పోషించాడనే ఆరోపణలు ఉన్నాయి. 2025 ఏప్రిల్ 10న రాణాను భారత్‌కు అమెరికా అప్పగించింది. ఈ దాడుల సమయంలో జాతీయ భద్రతా దళం (ఎన్ఎస్‌జీ) కమాండో మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ తాజ్ హెూటల్‌లో ఉగ్రవాదులతో పోరాడుతూ వీరమరణం పొందారు. అతని ధైర్యం, తెగువ, త్యాగం దేశానికి స్ఫూర్తిగా నిలిచాయి. ఉగ్రవాది తహవ్వుర్ హుస్సేన్ రాణా భారత్‌కు రానున్నాడనే సంగతి తెలుసుకున్న మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ తండ్రి కె. ఉన్నికృష్ణన్, ఎన్‌డీటీవీతో మాట్లాడుతూ ‘సందీప్ 26/11 బాధితుడు కాదు, అతను తన కర్తవ్యం నిర్వర్తించాడు’ అని అన్నారు. రాణా లాంటి ఉగ్రవాదులు ఈ దాడులకు కారణమని, అలాంటివారు భారత న్యాయవ్యవస్థలో శిక్షను ఎదుర్కోవాలని, న్యాయం కోసం ఎదురుచూస్తున్న బాధితులందరికీ ఇది ఒక ఆశాకిరణం’ అని ఆయన పేర్కొన్నారు. తహవ్వుర్ రాణా భారత్‌కు అప్పగించిన కారణంగా 26/11 దాడులకు సంబంధించిన పూర్తి వివరాలు, పాకిస్తాన్‌లోని ఉగ్రవాద సంస్థలతో అతనికి గల సంబంధాలు బయటపడే అవకాశం ఉంది.

11న వారణాసికి ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ఏప్రిల్ 11న ఉత్తరప్రదేశ్‌లోని తన నియోజకవర్గమైన వారణాసిని సందర్శించనున్నారు. ఈ సందర్భంలో ఆయన ఒక బహిరంగ సభను ఉద్దేశించి మాట్లాడనున్నారు. అలాగే రూ. 3880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. వారణాసి డివిజనల్ కమిషనర్ కౌశల్ రాజ్ శర్మ తెలిపిన వివరాల ప్రకారం ఈ ప్రాజెక్టులలో గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు పథకాలు ఉన్నాయి. వీటిలో 130 తాగునీటి ప్రాజెక్టులు, 100 నూతన అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పింద్రాలో ఒక పాలిటెక్నిక్ కళాశాల, ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయి. అలాగే ప్రధానమంత్రి పోలీస్ లైన్స్‌లో ఒక ట్రాన్సిట్ హాస్టల్, రామ్‌నగర్‌లో పోలీస్ బ్యారక్‌లు, నాలుగు గ్రామీణ రహదారులను ప్రారంభించనున్నారు. శాస్త్రి ఘాట్, సమ్నే ఘాట్‌లను కూడా ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ఇదేవిధంగా వారణాసి డెవలప్‌మెంట్ అథారిటీ (వీడీఏ) చేపట్టిన వివిధ ప్రాజెక్టులను కూడా ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 11న ఉదయం 10 గంటలకు ప్రధాని మోదీ వారణాసి లాల్ బహదూర్ శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగనున్నారు. తరువాత రెండున్నర గంటల పాటు అక్కడే ఉంటారు. ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. 4,000 మంది పోలీసులను మోహరించారు. మోదీ రాక సందర్భంగా జరిగే బహిరంగ సభలో 50 వేల మందికి పైగా జనం పాల్గొనే అవకాశం ఉంది.

ఉపప్రధానిగా నితీశ్ కుమార్

కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నేత అశ్వినీ కుమార్ చౌబే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జేడీయూ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ను ఉప ప్రధానిగా చూడాలని తాను కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్డీయేకు నితీశ్ కుమార్ చేసిన సేవలు వెలకట్టలేనివని, సంకీర్ణ ప్రభుత్వంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించి ఉప ప్రధాని పదవిని ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే ఇది తన వ్యక్తిగత అభిప్రాయం మాత్రమేనని, ఒకవేళ అదే జరిగితే బీహార్ రాష్ట్రం నుంచి ఆ పదవికి వెళ్లిన రెండో వ్యక్తి నితీశ్ అవుతారని తెలిపారు. ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. నితీశ్ కుమార్ మరోసారి పోటీ చేయాలని భావిస్తున్నారు. ముఖ్యమంత్రి పదవి కోసం అవసరమైతే మరోసారి కూటమి మారేందుకు ప్రయత్నాలు చేయవచ్చునని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో బీజేపీ కూడా ఆయనను గౌరవంగా పక్కకు పెట్టాలని భావిస్తోందని సమాచారం. నితీశ్ కుమార్‌ను మరోసారి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించేందుకు బీజేపీ సిద్ధంగా లేదని ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కూడా ఇటీవల వ్యాఖ్యానించారు. ఇలాంటి సమయంలో బీజేపీ నేత చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

తహవూర్ రాణా మా కస్టడీలో లేదు ఫెడరల్ ప్రిజన్స్ బ్యూరో

న్యూఢిల్లీ: ముంబై ఉగ్రదాడి కేసులో నిందితుడు తహవూర్ రాణాను అమెరికా నుంచి తీసుకువస్తున్నారు. ఇవాళ అతను ఇండియాకు రానున్నాడు. అతన్ని ఢిల్లీలోని తీహారు జైలులో నిర్బంధించే అవకాశాలు ఉన్నాయి. హై సెక్యూర్టీ వార్డులో అతన్ని పెట్టనున్నారు. తీహారు జైల్లో

రాణా కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. అయితే కోర్టు ఆదేశాల కోసం ప్రిజన్ అధికారులు వేచి చూస్తున్నట్లు తెలుస్తోంది. పాకిస్థాన్‌లో పుట్టి, కెనడా పౌరసత్వం ఉన్న తహవూరు రాణా.. 2008 ముంబైలో జరిగిన ఉగ్రదాడి కేసులో నిందితుడు. అమెరికా అతన్ని అప్పగిస్తున్న నేపథ్యంలో ప్రత్యేక ఛార్టర్డ్ ఫ్లయిట్‌లో తీసుకువస్తున్నారు.

అమెరికా పౌరుడు డేవిడ్ కోల్మన్‌తో కలిసి ఉగ్రదాడికి తహవూరు ప్లాన్ వేసినట్లు తెలిసింది. భారత్‌కు అప్పగించ వద్దు అని రాణా.. అమెరికా సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. కానీ పలు మార్లు ఆ పిటీషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో రాణాను తీసుకువచ్చేందుకు ఓ టీమ్ అమెరికా వెళ్లింది. అమెరికాకు చెందిన ప్రిజన్స్ బ్యూరో కూడా ప్రకటన రిలీజ్ చేసింది. రాణా తమ కస్టడీలో లేనట్లు చెప్పింది. నాట్ ఇన్ బీఓపీ కస్టడీ అని ప్రిజన్స్ బ్యూరో తన వెబ్‌సైట్‌లో పేర్కొన్నది. 2025 ఏప్రిల్ 8వ తేదీ నుంచి తహవూర్ రాణా తమ కస్టడీలో లేన్నట్లు ప్రిజన్స్ బ్యూరో స్పష్టం చేసింది.

పేద రైతులకు ఒక న్యాయం.. రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా..?

-మొదటిపేజీ తరువాయి

విధిస్తుంటారు. కంచ గచ్చిబౌలిలో వందలాది ఎకరాల్లో వేలాది చెట్లు నరుకుతుంటే రెవెన్యూ, ఫారెస్టు డిపార్ట్‌మెంట్ ఏం చేస్తుంది..? ఎందుకు కళ్లు మూసుకున్నారు. పేద రైతుకు ఒక న్యాయం.. రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా..? న్యాయం అనేది సీఎం అయినా రైతు అయినా సమానంగా ఉండాలి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌తో పాటు నగరంలో ఎక్కడైనా ఇల్లు కట్టాలంటే.. వాల్టా చట్ట ప్రకారం.. గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూ. 50, పట్టణ ప్రాంతాల్లో అయితే రూ. 100 చలాన్ కట్టి.. ఇల్లు కట్టాలని చెట్లు నరికేస్తున్నానని దరఖాస్తు చేయాలి. ఆ దరఖాస్తు పరిశీలించిన తర్వాత కమిటీ ఒక్కొక్క చెట్టుకు రూ. 450 డిపాజిట్ చేయమని చెబుతుంది. ఒక చెట్టు కొడితే రెండు చెట్లు పెంచాలని సూచిస్తుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దరఖాస్తు పెట్టలేదు.. అటవీశాఖ అనుమతి తీసుకోలేదు. అటవీ భూముల్లోనే కాదు.. సొంత పట్టా భూమి, ఇంటి నిర్మాణంలోనూ చెట్లు కొడితే అనుమతి తీసుకోవాల్సిందేనని చట్టం చెబుతుంది. లక్షల రూపాయాలు పెనాల్టీ వేస్తుంటారు. కానీ ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం వేలాది చెట్లను నరికేస్తుంది. చెట్లను నరికేందుకు టీజీఐఐసీ రక్షణ కావాలంటూ పోలీసులకు దరఖాస్తు పెట్టారు. న్యాయబద్ధమా.. చట్టానికి లోబడి ఉందా..? లేదా..? అని పోలీసులు విచారణ చేయాలి. ఆ దరఖాస్తే నేరపూరితం.. దీనికి ఫారెస్ట్ అనుమతి ఉందా..? వాల్టా చట్టానికి లోబడి ఉందా..? వైల్డ్ లైఫ్ యాక్ట్‌కు లోబడి ఉందా..? అని పోలీసులు పరిశీలించి అనుమతులు ఇవ్వాలి. కానీ ఇవేమీ చేయకుండా పోలీసుల రక్షణలో 50 బుల్డోజర్లు పెట్టి చెట్లను ఊచకోత కోశారు అని హరీశ్‌రావు తెలిపారు.

హెచ్‌సీయూ భూములపై అప్పు ఇప్పించిన బ్రోకర్‌కు రూ. 170 కోట్ల లంచం : హరీశ్‌రావు

గతంలో హెచ్‌సీయూ భూములపై అప్పు ఇప్పించిన బ్రోకర్‌కు రూ. 170 కోట్ల లంచం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. తాజ్‌కృష్ణ హోటల్‌లో సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి కంచ గచ్చిబౌలి భూములపై ఫిర్యాదును ఇచ్చిన అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. 2024 నవంబర్ 22న నాడు హెచ్‌సీయూ భూమిని తాకట్టు పెట్టి 10 వేల కోట్లు అప్పు తీసుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇంకా దుర్మార్గం ఏంటంటే.. ఈ అప్పు ఇప్పించడానికి బ్రోకర్‌గా వ్యవహరించిన వ్యక్తికి రూ. 169 కోట్ల 83 లక్షల అంటే సుమారుగా 170 కోట్లు బ్రోకర్ ఫీజు ఇప్పించారు. నేనేదో ఉట్టిగా చెప్పడం లేదు. నేను అసెంబ్లీలో వేసిన ప్రశ్నకు.. రాతపూర్వకంగా ప్రభుత్వం నుంచి వచ్చిన సమాధానం ఇది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

ఇప్పుడు ఆ భూమిని తెగనమ్మి ఇంకో 40 వేల కోట్లు తేవాలని ప్రయత్నం చేస్తుండు. నియమ నిబంధల్ని ఉల్లంఘిస్తుంది రాష్ట్ర ప్రభుత్వం. ఎలాంటి చర్యలు, పనులు చేపట్టొద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చిన తర్వాత కూడా ఇది టీజీఐఐసీకి చెందినవే అని బోర్డులు పెట్టారు. ఇది సర్వోన్నత న్యాయస్థానం ఉత్తర్వులను ఉల్లంఘించడమే అవుతుంది. సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు అంటే కూడా భయం లేకుండా పోతున్నది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

బీఆర్ఎస్ హయాంలో కొత్త సెక్రటేరియెట్‌ను కట్టాలని నిర్ణయం తీసుకుంటే, పదో ఇరవయ్యో చెట్లను నరుకుతున్నారని గ్రీన్ ట్రిబ్యునల్లో ఫిర్యాదు చేశారు రేవంత్ రెడ్డి. హైకోర్టు, సుప్రీంకోర్టులో కూడా కేసు వేశారు. ఇవాళ మీరేం చేస్తున్నారు రేవంత్ రెడ్డి గారూ? వందల ఎకరాల్లో లక్షల కొద్దీ చెట్లు కొడుతున్న సీఎం గారిపై, సీఎస్ గారిపై, పోలీసు అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలి. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ప్రశ్నించిన పాపానికి వారిని జైల్లో పెట్టారు, పది రోజులుగా వాళ్లు జైల్లో ఉన్నారు. దీనికి బాధ్యత హోం మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డిదే. వాళ్లను విడుదల చేయమని ఉప ముఖ్యమంత్రి చెబుతారు ఎందుకో మరి? ప్రభుత్వం చేయాల్సిన పనిని విద్యార్థులు చేస్తే అరెస్టు చేసి, జైల్లో పెడతారా? ప్రభుత్వం అన్ని చట్టాలనూ ఉల్లంఘిస్తున్నది. ఈ విషయాలన్నింటినీ మేం కమిటీకి నివేదించాం అని హరీశ్‌రావు తెలిపారు.

డీజీపీ గారూ%ఔ% సీఎం గారిపై ఏ పోస్టు పెట్టినా వారిని జైల్లో పెడుతున్నారే.. మరి ఇవాళ వేలాది చెట్లు నరికినా, జింకలను చంపినా ఎందుకు కనిపించడం లేదు. జీవ విధ్వంసం మీ కళ్లకు కనిపంచడం లేదా.. ఎందుకు కేసులు పెట్టరు? నేరం చేస్తుంటే చూస్తూ ఊరుకున్న ప్రతివారూ నేరస్తులే. అందరూ కలిసే నేరం చేశారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఆ భూములు హెచ్‌సీయూకే చెందాలని మేం కమిటీకి విన్నవించడం జరిగింది. మేం కొట్టిన వాటిలో కేవలం సుబాబుల్ చెట్లు మాత్రమే ఉన్నాయని అటవీ అధికారులు చెబుతున్నారు. సుబాబులే కాదు.. సుగంధ పరిమళాలిచ్చే శాండల్ వుడ్ చెట్లు కూడా ఉన్నాయి. అనేక ఔషధ మొక్కలున్నాయి. ఈ భూముల్లో చెరువు కూడా ఉన్నది. హెచ్‌సీయూ భూముల్లో చెట్ల నరికివేతతో ఏడు చట్టాలను సీఎం రేవంత్ దుర్వినియోగం చేశారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

యంగ్ ఇండియా స్కూల్ నా బ్రాండ్

-మొదటిపేజీ తరువాయి

దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉంది. కేజీ టు పీజీ వరకు నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు రావు. యంగ్ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్‌ను సమకూర్చుకోవాలి. నిధుల విషయంలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి. ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారు. ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం అంటే వైఎస్సార్ గుర్తుకువస్తారు. కొందరు ఉద్యమ నేతలం, తెలంగాణ ప్రదాతలమని అనుకుంటున్నారు. యంగ్ ఇండియా స్కూల్ నా బ్రాండ్. ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్ గా నియమించుకున్నాం. ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉంది. ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచాం. పోలీసు స్కూల్ విషయంలో రాజకీయం లేదు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు చేసుకోబోతున్నాం. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుంది. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి.. ప్రీ-స్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది' అంటూ కామెంట్స్ చేశారు.

మరో కొత్త పథకం.. రైతులకు సర్కార్ గుడ్ న్యూస్

హైదరాబాద్: వ్యవసాయ శాఖలో మరో కొత్త పథకం పంపిణీకి తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. 'గ్రామ గ్రామానికి జయశంకర్ వ్యవసాయ వర్సిటీ నాణ్యమైన విత్తనం' పథకాన్ని జూన్‌లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతులందరికి నాణ్యమైన విత్తనాలను అందించడమే లక్ష్యమని మంత్రి అన్నారు. సుమారు 40, 000 మంది రైతులకు, 2500 నుంచి 3000 క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామం నుంచి ముగ్గురు నుంచి ఐదుగురు ఆసక్తి కలిగిన అభ్యుదయ రైతులకు జూన్ మొదటి వారంలో ఈ పథక కింద పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గత నెలలో కురిసిన వడగళ్ల వానకు నష్టపోయిన రైతులకు పంట నష్టం అందించనున్నట్టు మంత్రి ప్రకటించారు. మార్చిలో కురిసిన వడగళ్ల వర్షాలకు 8,408 ఎకరాల్లో జరిగిన పంట నష్టం జరిగినట్టు గుర్తించామని మంత్రి పేర్కొన్నారు. నష్ట పరిహారం వివరాలు త్వరలోనే ప్రకటిస్తామన్నారు. కాగా, ఈ నెలలో కురిసిన వడగళ్ల వానకు, ఈదురు గాలులకు పంట నష్టంపై ప్రాథమిక రిపోర్ట్ ప్రభుత్వానికి అందిందని.. పరిశీలించి వారికి కూడా నష్ట పరిహారం అందించనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

కరీంనగర్‌లో కార్పొరేషన్ వర్సెస్ ఇరిగేషన్

కరీంనగర్ : కరీంనగర్ నగరపాలక సంస్థ కు ముఖ ద్వారం....పట్టణ ప్రారంభ ప్రాంతం....8వ డివిజన్ అల్గునూరు పరిధిలోని శివారు ప్రాంతం.... కరీంనగర్-హైదరాబాద్ రాజీవ్ రహదారికి సమీప ప్రాంతం... మానకొండూరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు కూత వేటు దూరం... ఇన్ని అడ్రస్సులు చెప్పిన ఆ కాలనీలను కనుక్కోలేని పరిస్థితి... ఎందుకంటే... ఆ కాలనీలకు 40ఏళ్లుగా గుర్తింపు లేదు... కనీసం ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని గుర్తిస్తూ ఓ బోర్డు కూడా ఏర్పాటు చేయలేని దుస్థితి... ప్రస్తుతం ఈ ప్రాంతాలన్నీ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్నాయి.అది కూడా కరీంనగర్ కు స్వాగతం చెప్పే మొట్టమొదటి కాలనీల సమస్యలపై ప్రత్యేక కథనం...ఒకప్పుడు ఎల్ ఎం డి కాలనీకి అనుబంధంగా ఇక్కడ శ్రీ వెంకటేశ్వర కాలనీ , హుస్సేన్ నగర్, క్రిస్టియన్ కాలనీ , వినాయక నగర్, చేపల కాలనీ , తమిళ కాలనీలు ఏర్పడ్డాయి.. ఇక్కడి ప్రాంతంలో ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులు, వ్యవసాయదారులు, మత్స్యకారులు ఉన్నారు. ఈ ప్రాంతానికి సమీపంలోనే ఎస్ ఆర్ ఎస్ పి (ఎల్ఎండి కాలనీ) కార్యాలయాలు, అలుగునూరు విద్యుత్ సబ్ స్టేషన్, పే అండ్ అకౌంట్ ఆఫీస్ , భూగర్భ జల శాఖ, మండల విద్యాధికారి కార్యాలయం, టీచర్ ట్రైనింగ్ సెం టర్, మానసిక వికలాంగుల పాఠశాల, బీసీ రెసిడెన్షియల్ హాస్టల్, మహిళా ప్రాంగణం లాంటి ఎన్నో ముఖ్యమైన కార్యాలయాలు, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి, శ్రీ రామ సాయి దేవాలయం లాంటివి ఉన్నా యి.ఇక్కడి ప్రాంత రహదారులన్నీ ఇరిగేషన్ భూములతో కనెక్ట్ అయ్యి ఉన్నాయి. రహదారుల అభివృద్ధి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ చూసుకుంటుందని ఎవరికి వారే అనుకొని దాదాపు 40 ఏళ్లుగా ఇక్కడి ప్రాంత రహదారుల అభివృద్ధిని మరిచిపోయారు. ఇంతటి ముఖ్యమైన ప్రాంతంలో నివసిస్తున్న కాలనీ ప్రజలు రోడ్ల విషయంలో, ఇతరసమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు.. కాలనీలో సరైన రోడ్లు , మురికి కాలువలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఒకప్పుడు అలుగునూరు గ్రామపంచాయతీలో అదే కష్టాలు.. నేడు నగరపాలక సంస్థలో ఉన్న అవే కష్టాలు... అసలు ఈ కాలనీలను పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు.. ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలు కలిగి ఉండి, అనునిత్యం బిజీగా ఉండే ఈ ప్రాం తం నేడు అనేక సమస్యలతో కుట్టుమిట్టాడుతుంది. ప్రస్తుతం కాలనీ ప్రధాన రహదారి కేవలం 10 ఫీట్ల వెడల్పుతో ఉండి, కంకర తేలిపోయి, రహదారి చుట్టూ దట్టమైన చెట్లు, పిచ్చి మొక్కలతో రోడ్డు కమ్ముకపోయి ప్రమాదకరంగా మారిపోయింది. వాహనదారులు ప్రజలు రాకపోకలు కొనసాగించడానికి అనేక ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చింది. దీనికి తోడు రాత్రివేళ ఇక్కడి ప్రాంతంలో వీధి దీపాలు లేకపోవడంతో స్థానిక ప్రజలు నానా అవస్థలు పడు తున్నారు. ఇట్టి రహదారిని అభివృద్ధి చేయాలని ఐదేండ్లుగా ప్రజా ప్రతినిధులకు, అధికా రులకు అక్కడి కాలనీవాసులు ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకున్న పాపాన పోలేదు.కార్పొరేషన్ లో తమ కాలనీని విలీనం చేసి నేటికీ ఐదు సంవత్సరాలు గడిచిపోయాయని, కనీసం రోడ్డుకు అడ్డంగా అస్తవ్యస్తంగా ఉన్న పిచ్చి మొక్కలు, చెట్లను తొలగించడానికి చర్యలు తీసుకోకపోవడంతో, శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్ర సోమవారం రోజున జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు .ప్రస్తుతం జిల్లా కలెక్టర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా ఉండడంతో భవి ష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇక్కడి రోడ్డును రెండు వరుసలతో , సెం ట్రల్ లైటింగ్ వ్యవస్థతో ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని , ప్రస్తుతం తక్షణ చర్యల కింద రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు , చెట్లను తొలగించి , మట్టి తో నైనా రహదారిని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని చిందం నరసయ్య, కళ్యాణ్ చంద్ర ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కోరారు.

తెలంగాణలో 604 కొత్త బ్రాండ్లు

హైదరాబాద్ : దేశంలో ఎక్కువ మద్యం అమ్మకాలు, సేవించే రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. ప్రభుత్వ ఆదాయానికి కీలక వనరుగా మారింది. దీంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తరహాలోనే కాంగ్రెస్ సర్కార్ కూడా ప్రజలతో ఎక్కువ మద్యం తాగించాలని చూస్తోంది. ఈమేరకు కొత్త బ్రాండ్లను అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. అన్నీ అనుకున్నట్లు జరిగితే త్వరలోనే కొత్త బ్రాండ్లు అందుబాటు లోకి రానున్నాయి.తెలంగాణ మద్యం మార్కెట్‌లో కొత్త బ్రాండ్ల ఆగమనానికి మార్గం సుగమమవుతోంది. అబ్కారీ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు రాగా, వీటిలో ఇండియన్, విదేశీ బ్రాండ్లు ఉన్నా యి. ఈ నేపథ్యంలో తెలంగాణ బేవరేజ్ కార్పొరేషన్ లిమిటెడ్ కొత్త బ్రాండ్ల అమ్మకాలకు దరఖాస్తులను ఆహ్వానించింది. అదే సమయంలో, వైన్ షాపులు మరియు బార్ల మధ్య వివాదం కూడా రాజుకుంది, రెండు వర్గాలూ ఆదాయం, నిబంధనలపై ఆరోపణలు-ప్రత్యారోపణలతో వాతావరణాన్ని వేడెక్కించాయి. ఈ కథనం ఈ అంశాలను వివరంగా చర్చిస్తుంది.తెలంగాణ అబ్కారీ శాఖ ప్రకారం, మొత్తం 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు సమర్పించబడ్డాయి. వీటిలో 331 ఇండియన్ మేడ్ లిక్కర్ బ్రాండ్లు, 273 విదేశీ లిక్కర్ బ్రాండ్లు ఉన్నాయి. ఈ దరఖాస్తుల్లో 47 కొత్త కంపెనీల నుంచి 386 బ్రాండ్లు, 45 పాత కంపెనీల నుంచి 218 బ్రాండ్లు ఉన్నాయి. ఈ బ్రాండ్ల అమ్మకాల కోసం 92 మద్యం సరఫరా కంపెనీలు దరఖాస్తు చేసుకున్నాయి. ఫిబ్రవరి 23న జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా ఈ దరఖాస్తులను ఆహ్వానించింది, దీనివల్ల మద్యం మార్కెట్‌లో వైవిధ్యం, పోటీ పెరిగే అవకాశం ఉంది. ఈ కొత్త బ్రాండ్లు వినియోగదారులకు మరిన్ని ఎంపికలను అందించడంతో పాటు, రాష్ట్ర ఆదాయాన్ని కూడా పెంచవచ్చని అధికారులు భావిస్తున్నారు.తెలంగాణలో మద్యం వినియోగం గత కొన్నేళ్లలో గణనీయంగా పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో మద్యం అమ్మకాల ద్వారా సుమారు రూ.30,000 కోట్ల ఆదాయం సమకూరినట్లు అబ్కారీ శాఖ అంచనా. కొత్త బ్రాండ్ల ఆగమనంతో ఈ ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉంది. అయితే, కొత్త బ్రాండ్ల పరిచయం వల్ల స్థానిక బ్రాండ్లపై ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. విదేశీ బ్రాండ్ల రాకతో ప్రీమియం మద్యం వినియోగం కూడా పెరిగే అవకాశం ఉంది, ఇది రాష్ట్రంలోని హై-ఎండ్ బార్లు, రెస్టారెం

ట్లకు లాభదాయకంగా మారవచ్చు.బ్రాండ్ల దరఖాస్తులతో పాటు, వైన్ షాపులు మరియు బార్ల మధ్య వివాదం కూడా తెరపైకి వచ్చింది. తెలంగాణ వైన్స్ డీలర్స్ అసోసియేషన్, బార్స్ అసోసియేషన్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పం దించింది. రాష్ట్రంలో మద్యం ఆదాయంలో 85% వైన్ షాపుల ద్వారా, కేవలం 15% బార్ల ద్వారా సమకూరుతుందని వైన్స్ డీలర్స్ ఆరోపించారు. అయినప్పటికీ, బార్లకు రాత్రి 12 గంటల వరకు వ్యాపార అనుమతి ఉండగా, వైన్ షాపులు రాత్రి 10 గంటలకే మూసివేయాలని నిబంధన ఉందని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నిబంధనలు వైన్ షాపులపై ఆంక్షలుగా పనిచేస్తున్నాయని, బార్లకు మాత్రం అనవసరమైన వెసులుబాటు కల్పిస్తున్నాయని వారు ఆరోపించారు.బార్స్ అసోసియేషన్, మరోవైపు, వైన్ షాపులు తమ వ్యాపారంపై ప్రభావం చూపుతున్నాయని, రాత్రి వేళల్లో మద్యం అమ్మకాలను నియంత్రించాలని వాదిస్తోంది. ఈ వివాదం రాష్ట్రంలో అబ్కారీ నిబంధనలపై కొత్త చర్చకు దారితీసింది, ప్రభుత్వం ఈ రెండు వర్గాల మధ్య సమతుల్యతను ఎలా సాధిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.కొత్త బ్రాండ్ల దరఖాస్తులతో అబ్కారీ శాఖ ముందు కొన్ని సవాళ్లు ఉన్నాయి. మొదట, ఈ బ్రాండ్ల నాణ్యత, ధరల నియంత్రణను పర్యవేక్షించడం. రెండవది, నకిలీ మద్యం, అక్రమ అమ్మకాలను నియంత్రించడం. గతంలో తెలంగాణలో నకిలీ మద్యం సరఫరా కేసులు నమోదైన నేపథ్యంలో, కొత్త బ్రాండ్ల పరిచయంతో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. అందుకే, అబ్కారీ శాఖ కఠినమైన తనిఖీలు, నిబంధనల అమలుపై దృష్టి సారించాల్సి ఉంది. అదే సమయంలో, వైన్ షాపులు, బార్ల మధ్య వివాదాన్ని పరిష్కరించి, నిబంధనలను సమానంగా అమలు చేయడం కూడా అధికారులకు సవాలుగా మారిందితెలంగాణ ఆర్థిక వ్యవస్థలో మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం కీలక పాత్ర పోషిస్తోంది. అబ్కారీ శాఖ ద్వారా సేకరించిన రాబడి రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతోంది. అయితే, మద్యం వినియోగం పెరగడం వల్ల సామాజిక సమస్యలు?మద్యపాన అలవాటు, ఆరోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు?కూడా పెరుగుతున్నాయని విమర్శలు ఉన్నాయి. కొత్త బ్రాండ్ల పరిచయంతో ఈ సమస్యలు మరింత తీవ్రమవుతాయా అనేది చర్చనీయాం శంగా మారింది. ప్రభుత్వం ఆదాయాన్ని పెంచడంతో పాటు, మద్యం వినియోగం వల్ల కలిగే సామాజిక సమస్యలను తగ్గించేందుకు సమగ్ర విధానం రూపొందించాల్సి ఉంది.

కంచ గచ్చిబౌలి భూములపై కేంద్ర కమిటీకి ప్రభుత్వం నివేదిక

-మొదటిపేజీ తరువాయి

అధికారులు సమావేశానికి హాజరయ్యారు. 400 ఎకరాల భూమికి సంబంధించిన రికార్డులు, ప్రభుత్వ విధివిధానాలు, ఈ క్రమంలో చోటుచేసుకున్న పరిణామాలపై పూర్తి వివరాలతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కమిటీకి నివేదిక సమర్పించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ఇవాళ కమిటీ వరుస సమావేశాలు నిర్వహించింది. ఉదయం భూములను సందర్శించిన కమిటీ.. క్షేత్రస్థాయిలో పరిస్థితులపై వివరాలను తెలుసుకుంది. అనంతరం ఎంసీహెచ్‌ఆర్‌డీలో విద్యార్థి సంఘాల నేతలతో భేటీ అయి.. వివరాలు సేకరించింది. తాజ్ కృష్ణలో భారాస నేతలతో భేటీ అయింది. మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలోని బృందం ఈ వ్యవహారంపై కమిటీకి నివేదిక ఇచ్చింది. హెచ్‌సీయూ పాలకవర్గం, భాజపా ఎంపీలతోనూ భేటీ అయిన కమిటీ.. భూముల అంశంపై సమగ్ర వివరాలు తీసుకుంది. టీజీఐఐసీ ఈ భూములను చదును చేపట్టిన నేపథ్యంలో.. సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదిక అందజేయాలని కమిటీకి సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే బుధవారం సెంట్రల్ ఎంపవర్ కమిటీ ఛైర్మన్ సిద్ధాంత దాస్, మరో ఇద్దరు సభ్యులు హైదరాబాద్‌కు వచ్చారు. వీరు కంచ గచ్చిబౌలి భూముల్లో పరిశీలన జరిపి.. వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి సుప్రీంకోర్టుకు నివేదిక అందించనున్నారు.

విజయలక్ష్మి ఆసుపత్రిలో దారుణం



కుని ఆపరేషన్ పెయిల్.. గర్భవతికి మళ్ళీ ఆపరేషన్

హాస్పిటల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ

ఇబ్రహీంపట్నం,ఏప్రిల్10,తెలంగాణ గీతం: ఇబ్రహీంపట్నం మంచాల రోడ్డులోని విజయలక్ష్మి ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం వెలుగుచూసింది. బాధితురాలి వివరాలు..' గతంలో కుని ఆపరేషన్ చేయించుకుంది. ఇటీవల భరించలేని కడుపునొప్పి రావడంతో వైద్యం కోసం మళ్లీ అదే (విజయలక్ష్మి)ఆసుపత్రికి వచ్చింది.ఆమెకు టెస్టులు చేయగా గర్భవతి అని తెలింది. షాకైనా కుంటుంబ సభ్యులు,గతంలో కుని ఆపరేషన్ చేసాక మళ్ళీ ఏంటి అనీ ప్రశ్నించగా గతంలో ఆపరేషన్ ఫెయిల్ అయ్యిందని డాక్టర్లు చెప్పి, ఇది ప్రాణాలకే ముప్పంటూ మళ్లీ ఆపరేషన్ చేశారు.చివరకు డబ్బులు చెల్లిస్తే గానీ డిశ్చార్జ్ చేస్తామని డాక్టర్లు ఆమెను డిమాండ్ చేసారు.ఈ విషయంపై జిల్లా వైద్య అధికారులకు ఫోన్ ద్వారా పిర్యాదు చేయగా ఇబ్రహీంపట్నంలోని మహంకాళీ ఆర్చ్ ప్రక్కన ఉన్న విజయలక్ష్మీ హాస్పిటల్‌ను గురువారం డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్ రావు, డిప్యూటీ డిఎంహెఓ మాధవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా వారు ఆసుపత్రిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో చేసేవైద్యంపై సిబ్బంధి, డాక్టర్ ను ఆరాతీశారు. ఆసుపత్రిలో ప్రభుత్వ నిబంధనలకు లోబడే వైద్యం అందించాలని తెలిపారు. వైద్యం విషయంలో ఆసుపత్రులపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

వెల్జల్ అంగన్వాడి కేంద్రల 1,3,లో పోషణ పక్షం కార్యక్రమం

వెల్జాల్,ఏప్రిల్ 10 తెలంగాణ గీతం : ఆమనగల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు లోని వెల్జాల్ సెక్టార్ లోని వెల్జాల్ అంగన్వాడీ కేంద్రాలు 1,3, లలో ,పోషణ పక్షం, కార్యక్రమంలో భాగంగా పరిశు భ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అందులో భాగంగా చేతులు పరిశుభ్రంగా కడు కోవడం పై లబ్ధిదారులకు అవగాహన కలిగించడం జరిగింది. మరియు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ తిరుమల, పల్లెదవఖన డాక్టర్ సంధ్య , అంగన్వాడి టీచర్లు వసంత లక్ష్మి , నస్రీన్ బేగం, ఆశ వర్కర్ సరస్వతి, ఆయాలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలి

నారాయణ పురం,10 (తెలంగాణ గీతం) యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపురం కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల లింగ స్వామి పత్రిక ప్రకటన లోకేంద్రం గ్యాస్ కి పెంచిన 50 రూపాయలు వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంచిన గ్యాస్ ధరలు తగ్గించేంతవరకు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాల నిర్వహిస్తామన్నారు. వంట గ్యాస్ ధర 50 రూపాయలు పెంచడం వలన ప్రస్తుతం ఉన్న 855నుండి 905 రూపాయటకు పెరగడంతో పేద మధ్యతరగతి ప్రజల పై అధిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికి అనేక రకాల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై అంతర్జాతీయంగా క్రూర్ అయిల్ ధరలు తగ్గినప్పటికి దానికి అనుగుణంగా పెట్రోల్ డిజిల్ గ్యాస్ ధరలు తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని విమర్శించారు.

నల్లా నీటికు మీటర్లు బిగిస్తే...కనెక్షన్ కట్

హైదరాబాద్ : నల్లాల నుంచి మోటార్ల ద్వారా నీటిని తోడితే కఠిన చర్యలు తీసుకుంటామని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి హెచ్చరించారు. జలమండలి ప్రధాన కార్యాలయంలో ఓ అండ్ ఎమ్ సీజీఎం, జీఎంలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.జలమండలి ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి జలమండలి సుదూర ప్రాంతాల నుంచి నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తోందని, కాబట్టి.. నీటిని వృథా చేయకుండా వాటిని తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలని కోరారు. ఇప్పటికే నగరంలో భూగర్భ జలాలు అడుగంటిపోగా కొన్ని ప్రాంతాల్లో ట్యాంకర్లకు డిమాండ్ పెరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో నీటికి ఇబ్బంది అయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు తాగునీటికై సరఫరా చేసే శుద్ధమైన నీటిని వృథా చేయకూడని విజ్ఞప్తి చేశారు. అలాగే నల్లాలకు మోటార్లు బిగించి నీటిని తోడితే మిగితా వినియోగదారులకు లో ప్రెషర్ తో నీటి సరఫరా కావడంతో ఇబ్బంది పడుతున్నారని వివరించారు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఈ సందర్భంగా వెల్లడించారు.వేసవిలో తాగు నీటి ఎద్దడి ఏర్పడకుండా ఉండేందుకు సాధ్యమైన అన్ని మార్గాలపై జలమండలి ప్రత్యే దృష్టి సారించింది. ఇప్పటి వరకు తాగునీరు సరఫరాలో ఎలాంటి కొరత లేనప్పటికి కొందరు వినియోగదారుల తీరుతో లో ప్రెషర్ (తక్కువ ఒత్తిడి)తో నీటి సరఫరా సమస్య ఉత్పన్నం కావడాన్ని జలమండలి సీరియస్‌గా పరిగణించింది. నల్లాకు అక్రమంగా మోటర్లు బిగించే కనెక్షన్ దారులపై కొరడా ఝులింపించాలని నిర్ణయించింది. జరిమానాలు, మోటర్ సీజ్‌కు సిద్దమైంది. కొందరు నల్లా లకు మోటర్లు బిగిస్తుండటంతో 60 శాతం కనెక్షన్ దారులకు హైప్రెషర్‌తో సమృద్ధిగా నల్లా నీరు సరఫరా, మోటరు లేని 40 శాతం వినియోగదారులల్లో 20 శాతం సాధారణంగా, మరో 20 శాతం లో?పెష్రర్‌తో కూడిన నీరు సరఫరా అవుతుండటంతో మెట్రో కస్టమర్ సెంటర్(ఎంసీసీ)కు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఎప్పటి మాదిరిగానే నల్లా నీటి విడుదలలో సమయ పాలనా పాటిస్తున్నా.. లో ప్రెషర్ ఫిర్యాదుల తాకిడి ఎగబాగుతుండం తో ఇటీవల జలమండలి వాస్తవ పరిస్థితిపై థర్డ్ పార్టీ ద్వారా ఆరా తీసింది.నీటి సరఫరా సమయంలో నల్లాలకు మోటర్లు బిగిస్తున్నట్లు గుర్తించింది. నీటి పెష్రర్ కోసం కోసం వినియోగించే సాధారణ మోటర్లతోపాటు తాజాగా మార్కెట్‌లో వచ్చిన ఆటోమెటిక్ మెటర్ల కూడా వినియోగిస్తుండటంతో హైస్పీడ్ ప్రెషర్ పెరిగి దిగువ, చివరి కనెక్షన్‌దారులకు? నీటిసరఫరా అంతంతమాత్రంగా తయారైనట్లు బయటపడిం ది. నల్లాలకు బిగించే సాధారణ మోటర్లు ఆన్ చేస్తే పనిచేస్తుండగా, ఆటోమెటిక్ మోటర్లు నల్లా సరఫరా ప్రారంభంకాగానే ఆటోమెటిక్‌గా పనిచేయడం ప్రారంభిస్తుండటంతో మిగితా కనెక్షన్లకు పెష్రర్ కూడిన నీటి సరఫరా సమస్యగా తయారైంది.జలమండలి ద్వారా సరఫరా జరిగే నల్లా నీరు లో పెష్రర్‌తో కాకుండా ఎప్పటిక మాదిరిగానే సరఫరా జరిగే విధంగా జలమండలి ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. రెండు రోజుల క్రితం లో ప్రెషల్ ఫిర్యాదులు అధికంగా గల ఓ అండ్ డివిజన్ 6లోని సుమారు 110 లైన్‌మెన్లతో ఎండీ అశోక్ రెడ్డి ప్రత్యేక జూమ్ మీటింగ్ నిర్వహించారు. లో పెష్రర్ నీటిసరఫరా కారణాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో నీటి సరఫరా, ప్రస్తుతం నీటి సరఫరా ఎంజీడీలు, సమయాల్లో ఎలాంటి తేడా లేనప్పటికి కొన్ని కనెక్షన్‌కు 80 శాతం నీరు, మరికొని కనెక్షన్లకు 20 శాతం నీరు సరఫరా కావడమేమిటని ప్రశ్నించారు. మోటర్లు బిగించే నల్ల కనెక్షన్ల దారులను గుర్తించి, తక్షణమే మోటర్లను సీజ్ చేసి జరిమానా విధించాలని సూచించారు. అదే విధంగా అన్నీ సర్కిల్ సీజీఎం, డివిజన్ జీఎం, డీజీఎం, సెక్షన్ మేనేజర్లతో కూడా జూమ్ మీటింగ్ నిర్వహించి నీరు సరఫరాలో సాధారణ ప్రెషర్ ఉండే కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు ప్రత్యేకంగా 'మోటర్ ఫ్రీ టాప్ వాటర్' పేరుతో కార్యాచరణ ప్రకటించారు.

వేసవిలో 'మోటర్ ఫ్రీ టాప్ వాటర్' లక్ష్యంగా నాలుగు దశల తనిఖీలకు జలమండలి సిద్దమైంది. నల్లా నీటి సరఫరాలో లో పెష్రర్‌కు చెక్ పెట్టి సాధారణ స్థాయి వత్తిడితో నీటి సరఫరా జరిగే విధంగా 'మోటర్ ఫ్రీ టాప్ వాటర్' పేరుతో ఈ నెల 15 నుంచి వాటర్ స్పెషల్ డ్రైవ్ అమలు శ్రీకారం చుట్టాలని నిర్ణయించింది. క్షేత్ర స్థాయిలో నల్లానీటి సరఫరా సమయంలో లైన్‌మెన్ నుంచి ఎండీవరకు పర్యటించి తనిఖీలు నిర్వహించనున్నారు. వేసవి ముగిసే వరకు అకస్మిక తనిఖీలు కొనసాగనున్నాయి.? మొదటిదశలో లైన్‌మెన్లు వాటర్‌వాల్వ్ తిప్పగానే సరఫరా చేసే లైన్లలో కనెక్షన్ టూ కనెక్షన్ పరిశీలించి వాటర్ ప్రెషర్, మోటర్ల వినియోగాన్ని గుర్తిస్తారు.? రెండో దశలో మరుసటిరోజు (రోజు విడిచి రోజు) సెక్షన్ మేనేజర్ అదే లైన్‌లో నల్లా నీటిసరఫరా.. మోటర్ల వినియోగాన్ని గుర్తించి నల్లాకు మోటర్ బిగిస్తే రూ.5 వేలు జరిమానా విధించి తక్షణమే మోటర్ సీజ్ చేస్తారు.క్యాన్ నెంబర్‌ను బ్లాక్ లిస్ట్‌లు పెడుతారు. ఆ తర్వాత లైన్ల వారిగా (క్యాన్‌నెంబర్ల జాబితా)తో 'మోటర్ ఫ్రీ టాప్‌వాటర్' లైన్లుగా జీఎంలకు ఆన్‌లైన్ నివేదిక సమరిస్తారు. ?మూడో దశలో మేనేజర్ల నివేదిక ఆధారంగా జీఎంలు క్షేత్ర స్థాయిలో లైన్లను ర్యాండమ్‌గా పరిశీలించి సంతృప్తి వ్యక్తమైతే సీజీఎంలకు నివేదిక సమర్పిస్తారు. అక్కడ నుంచి డెరెక్టర్, డైరెక్టర్‌నుంచి మేనేజింగ్ డైరెక్టర్ లాగిన్ కు రోజువారిగా ఆన్‌లైన్ నివేదిక సమర్పిస్తారు.? నాలుగో దశలో ఆ నివేదికలను బట్టి క్రాస్ చెక్ కోసం సీజీఎం, డైరెక్టర్, ఎండీలు క్షేత్ర స్థాయిలో ర్యాండమ్‌గా తనిఖీలు నిర్వహిస్తారు. జరిమానాలు విధించడం, మోటర్లు సీజ్ చేయడంకొనసాగిస్తారు.

తప్పుడు నివేదిక సమర్పిస్తే..

మోటర్ ఫ్రీ టాప్ వాటర్ సర్వేలో ఏ స్థాయిలో కూడా సమగ్ర పరిశీలన జరపకుండ తప్పుడు నివేదిక సమర్పిస్తే మాత్రం ఆ స్థాయి అధికారి పనితీరు అంచనా వేసి ర్యాంకింగ్ విధించడంతోపాటు మోమోను జారీ చేయాలని జలమండలి నిర్ణయించింది. అదేవిధంగా ప్రధానకార్యాలయంలో ఏర్పాటు చేసే డ్యాష్ బోర్డులో ఆన్‌లైన్ ఆధారంగా ప్రతిరోజు నివేదికలను పర్యవేక్షిస్తారు. ఇప్పటికే వాటర్ వాల్స్‌ను జీయోట్యాంగింగ్ చేసి ఆన్‌లైన్ లాగిన్‌కు అనసుసంధానం చేశారు. సెక్షన్‌నంచి ఎండీ వరకు పర్యవేక్షించేందుకు వెసులు బాటు కల్పించారు.నీటి నల్లాలకు మోటార్లను బిగించి అక్రమంగా నీటిని తోడుతున్న వారికి జరిమానా విధించడానికి, జలమండలి సరఫరా చేస్తున్న నీటిని తాగు నీటికి కాకుండా ఇతర అవసరాలకు వినియోగించే వారి పై కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రత్యేకమైన మొబైల్ యాప్ ను రూపొందించింది. ఈ యాప్ ద్వారా నీటి నల్లాలకు మోటార్లను బిగించినా, తాగడానికి కాకుండా ఫ్లోర్లు కడగడం, వాహనాలు శుభ్రం చేయడం, గార్డెనింగ్, ఓవర్ హెడ్ ట్యాంక్ నుంచి ఓవర్ ఫ్లో, నిర్మాణ పనుల కోసం నీటిని వృధా చేస్తే జరిమానా విధించడానికి ఈ యాప్ ని రూపొందించారు. రెండు రోజుల్లో ఈ యాప్ ని జీఎం నుంచి క్షేత్ర స్తాయిలోని లైన్ మెన్ల వరకు అందరికి అందుబాటులోకి తెస్తారు. వీరు ఆ ప్రాంతాల్లో అక్రమ మోటార్లను బిగించి అక్రమంగా నీటిని తోడుతున్న వారిని, నీటి వృధా చేస్తున్న వినియోగదారులను గుర్తించి ఫోటో తో సహా యాప్ లో అప్లోడ్ చేయడం.. సదరు కనెక్షన్ గుర్తించి ట్యాగ్ చేయడం తో వెంటనే ఆ కన్స్యూమర్ కనెక్షన్ నెంబర్ పై జరిమానా మంజూరు చేయడంతో సదరు వినియోగదారుడి కనెక్షన్ అకౌంట్ కు పెనాల్టీ జమ అవుతుంది. అలాగే ఈ మొత్తం వచ్చే నెల బిల్ లో చెల్లించేలాగా రూపొందించారు. అనంతరం రెండో దశలో నీటి సంరక్షణ కోసం చేసేందుకు ఏ పౌరులకు సైతం వాలెంటర్ గా యాప్ ద్వారా ఫిర్యాదు చేసే అవకాశం కల్పిస్తారు.నగరానికి తాగు నీరు అందించేందుకు ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి సుదూర ప్రాంతాల నుంచి పైపు లైన్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నామని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి పేర్కొన్నారు. 'అందరికి నీరు సమపాళ్లలో పంపిణీ కావాలి. కొన్ని ప్రాంతాల్లో వినియోగదారులు తమ నల్లాలకు అక్రమంగా మోటార్లు విధిస్తున్నారు. ఇది చట్టరీత్యా నేరం. కొందరి వల్ల మిగిలిన వినియోగదారులకు లో ప్రెషర్‌తో నీటి సరఫరా జరుగుతోంది. ఎవరైనా వినియోగదారులు ఇలా తమ నల్లాలకు మోటార్లు బిగించి పట్టుబడితే.. వారిపై జలమండలి నిబంధనల ప్రకారం జరిమానా విధించడంతోపాటు మోటార్లు సీజ్ చేస్తాం. ఒకటికి రెండు సార్లు పట్టుబడితే కేసులు పెడుతాం. వినియోగదారులెవరూ నల్లాకు మోటార్లు బిగించవద్దు. ఒకవేళ తక్కువ ప్రెషర్‌తో నీరు సరఫరా అయినా.. లేదా నీటి సరఫరాలో ఏవైనా ఇతర సమస్యలు తలెత్తినా.. సంబంధిత మేనేజర్, డీజీఎం, జీఎం అధికారులను సంప్రదించాలి. లేదా జలమండలి కస్టమర్ కేర్ నంబర్ 155313కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. వాటిపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుని సమస్యల్ని పరిష్కరిస్తాం' అని ఆయన అన్నారు. కార్యక్రమంలో జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్, ఈఎన్సీ- ఆపరేషన్ డైరెక్టర్ -2 వివిఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్ డైరెక్టర్ -1 అమరేందర్ రెడ్డి, సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయంకృషితో ఎదగాలి:పాల్లె గోపాల్ గౌడ్

ఇబ్రహీంపట్నం,ఏప్రిల్, 10 (తెలంగాణ గీతం): యువత చదువుతో పాటు స్వయంకృషితో ఎదగాలనీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు పల్లె గోపాల్ గౌడ్ అన్నారు.గురువారం ఆదిబట్ల మున్సిపాలిటీలోని శ్రీ హిత ఐస్ క్రీమ్ షాపును ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా పల్లె గోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. జీవితంలో ఆర్థికంగా ఎదగాలి అంటే ప్రతి ఒక్కరు ఏదో ఒక పని చేయాలన్నారు. ఉద్యోగం రాలేదని, ఏ పని చేయలేనంటూ ఖాళీగా కూర్చోకుండా స్వయం శక్తితో ఎదగాలని సూచించారు. తాను ఉపాధి పొందడమే కాకుండా మరి కొందరికి ఉపాధి చూపిస్తున్న జంగారెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్...!

వికారాబాద్,10,తెలంగాణ గీతం : వికారాబాద్ జిల్లా సమీకృత కార్యాలయం కలెక్టరేట్లో గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పడం జరిగింది. కలెక్టర్ కార్యాలయంలోని గ్రౌండ్ ఫ్లోర్ లో గల ఫైబర్ సర్వర్ రూమ్లో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగినట్లు తెలుస్తుంది. సర్వర్ రూమ్ లోని ఇన్వర్టర్ పై కరెంటు ఓవర్ లోడ్ పడడంతోనే ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. ఈ ప్రమాదం కారణంగా ఫైల్స్, కంప్యూటర్స్ ఏమైనా డ్యామేజ్ అయ్యాయా లేదా అనేది తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖలకు చెందిన కార్యాలయంలోని పనికిరాని ఫర్నిచర్ వస్తువులు, పేపర్లు ఇతర సామాగ్రిని గ్రౌండ్ ఫ్లోర్ లోని మెట్ల కింద ఇష్టం వచ్చినట్లు స్టోర్ చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇలాంటి వస్తువులపై అనుకోకుండా ఏదైనా అగ్నిపుట్టించే పదార్థాలు పడినా, మరోసారి కరెంట్ షార్ట్ సర్క్యూట్స్ జరిగిన ఊహించని ప్రమాదం జరిగే అవకాశం ఉంది. కావున జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, కలెక్టర్ కార్యాలయం ఆవరణలో పనికిరాని వస్తువులు ఏమీ ఉన్న వెంటనే తీసివేసేలా జాగ్రతలు తీసుకుంటే మరోసారి ఇలాంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదు.

ఈ నెల 17 న జేఈఈ మెయిన్ ఫలితాలు

హైదరాబాద్:ఏప్రిల్ 10తెలంగాణ గీతం: జేఈఈ మెయిన్ ఫలితాలు ఈ నెల 17న విడుదలకా నున్నాయి. సెషన్-2 పేపర్-1బీఈ, బీటెక్ పరీక్షలు మంగళవారంతో ముగి యగా, పేపర్-2,బీఆర్క్, బీ ప్లానింగ్‌పరీక్ష బుధవారంతో ముగిసింది... మొదటి సెషన్ ఫలితాలు ఫిబ్రవరిలో విడుదల కాగా, రెండో సెషన్ ఫలితాలు ఈ నెల 17న విడుదలకాను న్నాయి. అదే రోజు నుంచి జేఈఈ అడ్వాన్స్‌డ్ రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతుంది. మే 18న జేఈఈ అడ్వాన్స్ డ్ పరీక్షలు నిర్వహించను న్నారు. ఈ పరీక్షలకు 2.5 లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉంది.

నిరుపేద కుటుంబాలకు అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

తలకొండపల్లి,ఏప్రిల్,10 ట తెలంగాణ గీతం : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన పోలేపల్లి జ్యోతి కుమారస్వామి పిల్లలు సుప్రియ మరియు మణిదీక్షిత్ మరియు మాదాయ పల్లి గ్రామానికి చెందిన భూషమోని మాధవి శ్రీను యుక్క పిల్లల చదువుల కొరకు గత నాలుగు సంవత్సరాల నుండి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుండి పిల్లల్ని చదివిస్తున్నారు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భరత వైస్ చైర్మన్ మరియు తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గురువారం యాభై వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది పిల్లల తల్లులు జ్యోతి మాధవి ఆనందంతో వెళ్లే వెళ్లలా మీకు రుణపడి ఉంటాము అని చెప్పారు వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో అంతారం గ్రామ మాజీ సర్పంచ్ వెంకటయ్య రాములు యాదవ్, ప్రొద్దుటూరు కిషోర్, బూర్గు శ్రీధర్, శ్రీను, నరేష్ నరసింహ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.